# యెలోహీం పిలుపు లేకుండా

# ఆయన సేవకు రాకండి

# చాలా ఖఠినమైన శిక్ష ఉంటుంది

==============================================

**ఆరు నెలలు ఒక పోలీస్ ఆఫీసర్ తో తిరిగితే పోలీస్ ఆఫీసర్ అయ్యిపోతారా మీరు? అవ్వరు.**

**నాలుగు నెలలు ఒక టీచర్ తో తిరిగితే టీచర్ అయ్యిపోతారా మీరు? అవ్వరు.**

**ఒక సంవత్సరం ఒక కలెక్టర్ కూడా తిరిగితే కలెక్టర్ అయ్యిపోతారా మీరు? అవ్వరు.**

కాని రెండు రోజులు ఒక పాస్టర్ కూడా తిరిగితే మూడవ రోజు పాస్టర్ అయ్యిపోవచ్చు... ఇది ఎంత తేలికపాటి పోస్టో మీకు అర్ధం అయ్యిందా?

బైబిల్లో నాలుగు ముక్కలు నేర్చుకుంటే చాలు వాడు ఒక పాస్టర్, ఒక సువార్తికుడు, ఒక అయ్యగారు. ఏమి మాట్లాడుతున్నాడో వాడికే అర్ధం కాదు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడతారు. పెద్ద చిన్న గౌరవము మర్యాద ఏమీ ఉండదు. అలాంటి ఉపయోగంలేని వారి కొరకు వ్రాస్తున్నా...

Isaac F. Kusuma

సిద్ధాంతాలు లేక సత్యము తెలిసిపోతే బోధకులు అయ్యిపోరు. సువార్త చేసేవాడు సువార్త వలన బ్రతకాలి. యెలోహీం ద్వారా పిలవబడాలి. ఆయన పని మీకు అప్పగించాలి. మీ స్వంత ఊరిలో కూర్చుని సొల్లు కబుర్లు చెపితే సరిపోదు. ఆయన నిన్ను/మిమ్ములను ఎక్కడికి పంపిస్తే అక్కడికి వెళ్ళి సువార్త చెయ్యాలి. నేర్చుకున్న అయ్యగారి దగ్గర గొర్రెలను దొంగిలించి సువార్త చెయ్యడం కాదు. అలాచేస్తే వాడ్ని **"కౌజుపిట్ట బోధకుడు"** అని అంటారు.

ఈ మధ్యకాలంలో చూస్తే ప్రతివాడు ఆన్ లైన్ కి రావడం బోధకులు కాకపోయినా బోధకుల్లా పోజులు ఇవ్వడం చేస్తున్నారు.

మొన్న ఒకడు నన్ను డిబేట్ కి వస్తావా అని అడిగాడు. అసలు నువ్వు ఎవరివో నిన్ను నీవు నాకు పరిచయం చేసుకుని చెప్పు వస్తాను అన్నాను.

వాడ్ని నేను అడిగింది ఒకటే...

నువ్వు బోధకునివా? అయితే నీ సమాజం ఎక్కడ? లేదా

నువ్వు ఒక విశ్వాసివా? నీ అయ్యగారు ఎవరు నీవు యే సమాజానికి చెందినవాడవు అని:

ఎందుకంటే...వాడు ఒక బోధకుడైనా అయ్యి ఉండాలి లేదా ఒక విశ్వాసి అయినా అయ్యి ఉండాలి.

అలా అడిగితే నోరు ఎత్తడం లేదు. అవన్నీ ఎందుకు అంటున్నాడు.

Isaac E. Kusuma

నాకు కావాలి? అసలు నువ్వు ఎవడివో నాకు తెలియకుండా నీతో డిబేట్ ఏమిటి అన్నాను.

పోనీ నీకు బైబిల్ డిగ్రీలు ఏమైనా ఉన్నాయా అని అడిగాను. దానికి ఆ సోదిగాడు  జవాబుగా అపోస్తులులకు డిగ్రీలు ఉన్నాయా అని ఎదురు ప్రశ్న వేసాడు.

నువ్వు అపోస్తులుడవా అని అడిగాను...

అపోస్తులులు ఎలా పిలవబడ్డారో ఎక్కడెక్కడికి వెళ్ళి సువార్త చేసారో వాళ్ళు ఏమేమి వదిలేసి సేవకు వచ్చారో చెపుతాను వింటావా అన్నాను. అపోస్తులుల సేవ అన్నప్పుడు అపోస్తులుల వలే పిలవబడాలి గదా! అపోస్తులుల వలే తిరగాలి గదా! అక్కడ ఎందుకు అపోస్తులులు కారో మరి?

అరె... ముందు నీ స్వంత ఊరు వదలాలి. నీవు బైబిలు పట్టుకున్న దగ్గర నుండి ప్రతి పైసాకు ఆయన మీద ఆదారపడి జీవించాలి. ఉద్యోగం చెయ్యకూడదు. ఒక ఉదాహరణ చెపుతా విను:

ఉద్యోగం కోసం అందరూ ట్రైనింగ్ పొందుతారు. ట్రైనింగ్ అయినంత  మాత్రాన ఉద్యోగస్తుడవు  కావు. గవర్నమెంటు ఉద్యోగం ఇవ్వాలి. ఇవ్వగానే నువ్వు పెట్టె బుట్ట సర్దుకుని ఇల్లు వాకిలి తండ్రిని తల్లిని పెళ్ళాం పిల్లలన్ని వదిలి ముందు వెళ్ళి ఉద్యోగంలో జాయిన్ అయ్యి  రావాలి. తరువాత వారిని తీసుకెళ్ళి అక్కడ జాబ్ చెయ్యాలి. అది విధానం. బైబిలు విధానం కూడా అదే...

Isaac E. Kusuma

స్వంత ఊరిలో సొల్లు కబుర్లు చెప్పుకుంటూ, నేర్చుకున్న అయ్యగారి దగ్గర కొన్ని గోత్రాలను దొంగిలించి వేరే కుంపటి పెట్టి బోధకుడ్ని అంటే బైబిలు తెలిసినవాడెవడు నిన్ను బోధకునిగా అంగీకరించడు. ఎవరో కనుకున్న పిల్లలను తెచ్చుకుని వారు నా పిల్లలు అని చెప్పడం అంటే నువ్వు ................ అనే గదా అర్ధం అవుతుంది. నీకు మగతనం లేదా లేక నీకు పిల్లలను కనే శక్తిలేదా? చెత్త బోధలు నోది విశ్వాసులకు చెప్పు అన్నాను.

ఇంకేముంది నోటినుండి యెలోహీం మాటలు రాలేదు గాని సాతాను గాడి బూతులు వచ్చాయి.

సత్యాన్వేషులైన విశ్వాసులైన మీరు కూడా ఎవరు బోధకులో ఎవరు బోధకులు కాకుండానే బోధకుల్లా చెలామణి అవుతున్నారో గ్రహించుకోండి. మీకు మీరు బోధకుల్ని కోరుకుని ఉంచుకోకండి.

గవర్నమెంటు ఉద్యోగం ఇవ్వనప్పుడు వాడికి జీతం ఎందుకు ఇస్తుంది? అలాగే యెలోహీం చేత పిలవబడనప్పుడు యెలోహీం ఎన్నుకోనప్పుడు యెలోహీం ఎందుకు వాళ్ళను పోషిస్తాడు?

సౌలు డేరాలు కుట్టాడు అని అంటున్నప్పుడే వాడు ఒక అబద్ధ బోధకుడని మీరు గుర్తుపెట్టుకోవాలి. ప్రతి అబద్ధ బోధకుడు సాకుగా చెప్పే మాటే ఇది.

దీన్ని బట్టి ఇప్పుడు మీ బోధకుడు ఎవరో మీకు అర్ధం అయ్యిందనుకుంటున్నాను.

Isaac E. Kusuma

నేను ఎవరితోనైనా డిబేట్ చేస్తాను కాని నా కండిషన్ ఏమిటంటే....

**నువ్వు బోధకునివా? అయితే నీ సమాజం ఎక్కడ? లేదా**

**నువ్వు ఒక విశ్వాసివా? నీ అయ్యగారు ఎవరు నీవు యే సమాజానికి చెందినవాడవు?**

అది నీవు ఖచ్చితంగా చెప్పాలి. అప్పుడు నీతోనే కాదు ఎవరితోనైనా నేను డిబేట్ చేస్తాను. నేను ప్రాక్టికల్ మనిషిని నీకులా సొల్లు చెప్పే వాడిని కాదు. నిన్ను చూస్తేనే నీవు ఎవరివో నేను చెప్పగలను: నీలో ఉన్న ఆత్మ ఏమిటో కూడా నీకు చెపుతాను.

యెలోహీం సేవ అంటే.... పిల్లకాయల ఆట కాదు. ఎదుటి బోధకుల దశమభాగాల కోసం, వాళ్ళకు వచ్చే చందాల కోసం ఆశపడి బోధకులు అవ్వకండి. యెలోహీం మొత్తేస్తాడు. పిలుపు లేకుండా పుల్పిట్ ఎక్కకండి ఉజ్జియాను చంపేసినట్టు చంపేస్తాడు. ఎవడు బడితే వాడు పుల్పిట్ ఎక్కకూడదు.

త్వరలోనే ఒక వీడియో మాట్లాడి పెడతాను. అది వినండి. యెలోహీం పిలుపు లేకుండా ఆయన సేవ చెయ్యకండి. చంపేస్తాడు. ఉద్యోగం చేసుకుంటున్నావా ఉద్యోగం చేసుకో... వ్యాపారం చేసుకుంటున్నావా వ్యాపారమే చేసుకో...

సేవకు పిలుపు ఉందా అన్నీ వదిలేసి రా ....

Isaac E.Kusuma

సువార్త చేసేవాడు సువార్త వలన బ్రతకాలి. నీవు సువార్త వలన బ్రతకలేకపోతున్నవంటే నీవు సువార్తికుడవు కావు. యెలోహీం నిన్ను వాడుకోవడం లేదు అని 100% గ్యారంటీగా చెప్పగలను. అనావసరంగా ప్రయాసపడకు. నీకులాంటి చెత్త బోధకులు పరమతండ్రికి అవసరం లేదు. నీ ఫ్రీ సర్వీస్ ఆయనకు అవసరం లేదు.

నీకు ఒక్క ఉదాహరణ చెపుతా విను:

నీకు పోలీసుకి సంబంధించిన అర్హతలు అన్నీ ఉన్నాయి అనుకో. హైట్, వైట్ అన్నీ సరిపోతున్నావనుకో..నీకు ఆ ఉద్యోగం అంటే మహా ఇష్టం అనుకో.. కాని నువ్వు సెలెక్ట్ అవ్వలేదు.

అయినా నీకు మహా మక్కువ కదా! పోలీస్ డ్రెస్సు కుట్టించుకుని మంచి పోలీస్ టోపీ కూడా పెట్టుకుని జీతం లేకుండా ఉద్యోగం చేస్తాను మండుటెండలో ట్రాఫిక్ పోలీస్ గా పనిచేస్తాను అంటే ఆ డిపార్టుమెంటు ఊరుకుంటుందా?

ఆఫ్టర్ ఆల్ పోలీస్ డిపార్ట్ మెంటే నిన్ను ఫ్రీ సర్వీస్ కి ఒప్పుకోవడంలేదే.... అలాగే యే డిపార్ట్ మెంటూ నిన్ను ఒప్పుకోదు.

నువ్వు యెలోహీం కి ఫ్రీ సర్వీస్ చేసేస్తావా?

ఒకడిని అడిగా ... దేవుని సేవ ఫ్రీ గా చేస్తానంటున్నావు గదా! మరి నీ ఉద్యోగం కూడా ఫ్రీ గా చెయ్యొచ్చు గదా! నీకు వచ్చే జీతం యే అనాధ ఆశ్రమానికైన ఇచ్చెయ్యొచ్చుగదా! అని అడిగితే ఇంకేమి ఉంటుంది?

Isaac E. Kusuma

నీ చేత ఫ్రీ గా చెయ్యించుకోవడానికి ఆయన ఏమైనా కాళ్ళు చేతులు లేని అవిటి యెలోహీం అనుకున్నావా?

గనుక నొల్లు కబుర్లు ఆపెయ్యండి.. పిలుపు ఉంటే బరిలోకి రండి లేదా అన్నీ మూసుకుని ఒకచోట కూర్చుని ఉండండి.

**అయ్యా!**

**తమరు మాస్టర్ గారా లేక పాస్టర్ గారా?**

అనే ఒక కరపత్రిక వ్రాసాను అది చదవండి లేదా

**అపోస్తలుడైన సౌలు డేరాలు కుట్టి సువార్త చేసాడా?** అనే మన పత్రిక చదవండి.

పాత నిబంధన గ్రంధంలో ఆయన సేవ చెయ్యడానికి ఒక ఏజ్/వయస్సు నిర్ణయించాడు. ఆ వయస్సులో సేవ చెయ్యాలి. ఆ వయస్సులో తమరు ఉద్యోగంలోనో / వ్యాపారంలోనో జాయిన్ అయ్యారు. మీరు దేవుని సేవకులు ఎలా అవుతారు?

సంఖ్యాకాండము 4:3

ముప్పది యేండ్లు మొదలుకొని, యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి, ప్రత్యక్షపు గుడారములో పనిచేయుటకు సేనగా చేరగలవారందరి సంఖ్యను వ్రాయించుము.

[సంఖ్యాకాండము 4:23]

ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు వయస్సు కలిగి ప్రత్యక్షపు గుడారములో సేవచేయుటకు సేనలో పనిచేయ చేరువారందరిని లెక్కింపవలెను.

[సంఖ్యాకాండము 4:30]

ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు వయస్సు కలిగి ప్రత్యక్షపు గుడారములో పనిచేయుటకు సేనగా చేరువారందరిని లెక్కింపవలెను.

[సంఖ్యాకాండము 4:34]

అప్పుడు మోషే అహరోనులు సమాజ ప్రధానులను కహాతీయులను, అనగా వారివారి వంశముల చొప్పునను వారివారి పితరుల కుటుంబముల చొప్పునను ముప్పది యేండ్లు మొదలుకొని

[సంఖ్యాకాండము 4:38]

గెర్షోనీయులలో వారివారి వంశములచొప్పునను వారి వారి పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపబడిన వారు,
అనగా ముప్పది యేండ్లు మొదలుకొని

[సంఖ్యాకాండము 4:43]

అనగా ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి ప్రత్య క్షపు గుడారములో సేవ చేయుటకు సేనగా చేరువారు

Isaac E. Kusuma

సంఖ్యాకాండము 4:47

ముప్పది యేండ్లు మొదలుకొని యేబది యేండ్లవరకు ప్రాయము కలిగి తమ తమ వంశముల చొప్పునను తమ తమ పితరుల కుటుంబముల చొప్పునను లెక్కింపబడినవారు.

**యషువ మెస్సీయ కూడా ముప్పది ఏండ్ల యీడుగల సమయంలో సేవకు వచ్చాడు:**

**లూకా 3:23 యషువ (బోధింప) మొదలుపెట్టినప్పుడు ఆయన దాదాపు ముప్పది ఏండ్ల యీడుగలవాడు;**

పాత నిబంధన గ్రంథంలో ఆయన మిలిటరీలో సైనికునిగా పని చెయ్యడానికి ఒక ఏజ్/వయస్సు నిర్ణయించాడు. ఆ వయస్సులో మిలిటరీలో జాయిన్ అవ్వాలి. ఆ వయస్సులో తమరు ఉద్యోగంలోనో / వ్యాపారంలోనో జాయిన్ అయ్యారు. మీరు దేవుని సేవకులు ఎలా అవుతారు?

సంఖ్యా 1:3. ఇశ్రాయేలీయులలో సైన్యముగా వెళ్లు వారిని, అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయముగల వారిని, తమ తమ సేనలనుబట్టి నీవును అహరోనును లెక్కింపవలెను.

18. ఇరువది ఏండ్లు మొదలుకొని పైప్రాయముగలవారు తమ తమ వంశావళులను బట్టి తమ తమ వంశములను తమ తమ పితరుల కుటుంబ ములను తమ తమ పెద్దల సంఖ్యను తెలియచెప్పగా

20. ఇశ్రాయేలు ప్రథమ కుమారుడైన **రూబేను పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియ చెప్పగా రూబేను గోత్రములో లెక్కింపబడిన వారు నలుబది యారువేల ఐదువందలమందియైరి.

21**. షిమ్యోను పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు 22. మొదలుకొని పై ప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి పెద్దల సంఖ్యను తెలియచెప్పగా 23. షిమ్యోను గోత్రములో లెక్కింపబడినవారు ఏబది తొమ్మిదివేల మూడు వందలమందియైరి.

24. **గాదు పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 25. గాదు గోత్రములో లెక్కింపబడినవారు నలుబది యయిదువేల ఆరువందల ఏబదిమందియైరి.

26. **యూదా పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 27. యూదా గోత్రములో లెక్కింపబడిన వారు డెబ్బది నాలుగువేల ఆరువందలమందియైరి.

28. **ఇశ్శాఖారు పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి

Isaac E. Kusuma

సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 29. ఇశ్శాఖారు గోత్రములో లెక్కింపబడిన వారు ఏబది నాలుగువేల నాలుగువందల మందియైరి.

30. **జెబూలూను పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 31. జెబూలూను గోత్రములో లెక్కింపబడిన వారు ఏబది యేడువేల నాలుగువందల మందియైరి.

32. **యోసేపు పుత్రుల వంశావళి,** అనగా ఎఫ్రాయిము పుత్రుల వంశావళి. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లు వారందరి సంఖ్యను తెలియచెప్పగా 33. యోసేపు గోత్రములో లెక్కింపబడిన వారు నలుబదివేల ఐదువందల మందియైరి.

34. **మనష్షే పుత్రుల వంశావళి.** తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 35. మనష్షే గోత్రములో లెక్కింపబడినవారు ముప్పది రెండువేల రెండు వందల మందియైరి.

36. **బెన్యామీను పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 37. బెన్యామీను గోత్రములో లెక్కింపబడిన వారు ముప్పది యైదువేల నాలుగువందల మందియైరి.

Isaac E. Kusuma

38. **దాను పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ
పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి
సేనగా వెళ్లు వారందరి సంఖ్యను తెలియచెప్పగా 39. దానుగోత్రములో లెక్కింప
బడినవారు అరువది రెండువేల ఏడువందల మందియైరి.

40. **ఆషేరు పుత్రుల వంశావళి**. తమ తమ వంశములలో తమ తమ
పితరుల కుటుంబములలో ఇరువదియేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి
సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 41. ఆషేరు గోత్రములో లెక్కింప
బడినవారు నలువది యొకవేయి ఐదువందలమందియైరి.

42. **నఫ్తాలి పుత్రుల వంశావళి.** తమ తమ వంశములలో తమ తమ
పితరుల కుటుంబములలో ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము కలిగి
సేనగా వెళ్లువారందరి సంఖ్యను తెలియచెప్పగా 43. నఫ్తాలి గోత్రములో లెక్కింప
బడినవారు ఏబది మూడువేల నాలుగువందలమందియైరి.

44. వీరు లెక్కింపబడినవారు, అనగా మోషేయు అహరోనును తమ తమ
పితరుల కుటుంబములనుబట్టి ఒక్కొక్కడుగా ఏర్పడిన ప్రధానులును
లెక్కించినవారు.

45. అట్లు ఇశ్రాయేలీయులలో తమ తమ పితరుల కుటుంబముల చొప్పున
లెక్కింపబడిన వారందరు, అనగా ఇరువది యేండ్లు మొదలుకొని పైప్రాయము
కలిగి సేనగా బయలు వెళ్లిన ఇశ్రాయేలీయులందరు

46. లెక్కింపబడి ఆరులక్షల మూడువేల ఐదువందల ఏబదిమందియైరి.

Isaac E. Kusuma

**47. అయితే లేవీయులు తమ పితరుల గోత్రము చొప్పున వారితో పాటు లెక్కింపబడలేదు.**

**48. ఏలయనగా యావె మోషేతో ఈలాగు సెలవిచ్చియుండెను నీవు లేవీ గోత్రమును లెక్కింపకూడదు.**

**49. ఇశ్రాయేలీయుల మొత్తమునకు వారి మొత్తమును చేర్చకూడదు.**

50. నీవు సాక్ష్యపు గుడారము మీదను దాని ఉపకరణములన్నిటిమీదను దానిలో చేరిన వాటన్నిటి మీదను లేవీయులను నియమింపుము. వారే మందిరమును దాని ఉపకరణములన్నిటిని మోయవలెను. వారు మందిరపు సేవ చేయుచు దానిచుట్టు దిగవలసినవారై యుందురు.

51. మందిరము సాగబోవునప్పుడు లేవీయులే దాని విప్పవలెను, మందిరము దిగునప్పుడు లేవీయులే దాని వేయవలెను. అన్యుడు సమీపించిన యెడల వాడు మరణశిక్ష నొందును.

ఆయన సేవకులకు అడ్డురాకండి. దొంగ సేవకులుగా జీవించకండి. అర్ధం అయ్యిందా????

చెత్త అడ్మిస్ట్రేషన్ వలన సేవ జరగదు. మీకు ఊస్టింగ్స్ తప్ప పోస్టింగ్స్ ఉండవు అది గుర్తుపెట్టుకోండి.

సందేహాలు ఉంటే డైరెక్టుగా నాకు కాల్ చెయ్యండి.

**బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ**

**98493 85038**

ప్రియ సహోదరులకు షలోమ్

నేను వ్రాస్తున్న వ్యాసముల మీద కొంతమంది అభ్యంతరములు ఎత్తి చూపుతున్నారు. మీ సిద్ధాంతములు అన్నీ నేను పరిశీలించాను గనుకనే అవి అవి ఆది అపోస్తలుల బోధలు కావు గనుక వాటిని నేను నిశితంగా ఖండిస్తున్నాను. సరిచేసుకోవడం లేదా సరిచేసుకోకపోవడం అనేది మీ ఇష్టం. నాకు మనుష్యుల మీద ద్వేషం లేదు కాని  మీ తప్పుడు సిద్ధాంతాల మీద 100% ద్వేషం వుంది. అందుకే వాటిని తప్పు అని ఖండిస్తున్నాను, వాటిని పూర్ణ హృదయముతో ద్వేషిస్తున్నాను.

తప్పులు ఎత్తి చూపించేవారిని ఎవరు ప్రేమిస్తారు? ఎవరు సపోర్ట్ చేస్తారు? చెయ్యరు అనే సంగతి నాకు తెలియదా? 100% తెలుసు. నేను 40 సంవత్సరముల నుండి సేవ చేస్తున్నాను అంటే మీ సపోర్టు తీసుకుని చేస్తున్నానా? లేక మీ సపోర్టు ఆపేస్తే మానేస్తానా? క్రైస్తవ్యంలో ఎన్నో తప్పుడు బోధలను కొన్ని సంవత్సరాలనుండి ఎండగడుతూ వచ్చాను. వాళ్ల వలన ఎన్నో బాధలు అనుభవించాను. నేను ఖండిస్తూ వచ్చాను గనుకనే వాళ్ళు నన్ను అలా ఇబ్బంది పెట్టగలిగారు. అయితే అదే సమయంలో అనేకమంది సత్యాన్ని తెలుసుకున్నవారు కూడా లేకపోలేదు.

ఇప్పుడు అదే పరిస్థితి యషువ మెస్సీయ నామం వారిలో ఉంది గనుకనే వీరిని ఖండిస్తున్నాను. వీరి తప్పుడు సిద్ధాంతాలను ద్వేషిస్తూ ఎండగడుతున్నాను. పద్ధతులు మీరు మార్చుకోవాలి. ఆది అపోస్తలులు ఏమి బోధించారో అదే మీరు

Isaac E. Kusuma

బోధించండి. వారికి వ్యతిరేకంగా మీరు బోధిస్తూ మీ తప్పుడు బోధలను ఖండిస్తుంటే మీకెందుకు బాధ వస్తుంది?

చూడండి ...మీ ప్రేమాభిమానముల కోసం నేను ఇక్కడ పని చెయ్యడం లేదు. మీ సపోర్టు నాకేమి అవసరం లేదు. నేను ఎవరితోను కలిసి పనిచేయను. పరమ తండ్రికి నాకే తప్ప మిగతా వారితో నాకు సంబంధం లేదు, అవసరలెద్దు. అర్ధం అయ్యిందా? మీ సలహాలు కూడా నేను పాటించను.

నేను పంపిస్తున్న ఈ గ్రూపు బ్రాడ్ కాస్ట్ గ్రూపు. పెర్సనల్ గా సింగిల్ గా మెస్సేజ్ వచ్చినట్టు మీకు వస్తాది గాని ఈ గ్రూపులో 250 మందికి పైగా ఉన్నారు. అందరికి వెళతాది. ఇలాంటి గ్రూప్స్ నాకు చాలా ఉన్నాయి. మీరు ఒక్కరే నా టార్గెట్ కాదు. చాలామందికి నేను సువార్త అందిస్తున్నాను. గనుక సోదరులారా! అతిశయపడకండి. పేర్లు పెట్టి కూడా వ్రాయొచ్చు కాని ఒక పత్రిక ఎడిటర్ గా నేను ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నాను గనుకనే అపోస్తులుల మాదిరిగా ("కొందరు మాయొద్దనుండి వెళ్ళి, తమ బోధ చేత మిమ్మును కలవరపరచి, మీ మనస్సులను చెరుపుచున్నారని వింటిమి." అ.కార్య 15:24") నేను వ్రాస్తున్నాను. పేర్లు పెట్టి వ్రాయడం లేదు గనుక మీరు బాధ పడాల్సిన పనిలేదు గాని మీ బోధ మార్చుకుంటే సరిపోతుంది. మీ అభిమానం ద్వేషంగా ఎందుకు మారిపోతుందో నాకు తెలుసు గదా! "BETTER TO BE AN OPEN ENEMY RATHER THAN A CUNNING FRIEND" ఈ క్రింది వ్యాసం మీకోసమే వ్రాసాను, చదువుకోండి. మీ కందరికి నా హృదయపూర్వక షలోమ్.

Isaac E. Kusuma

# అభిమానం ఎందుకు

# ద్వేషంగా మారిపోతుంది?

==================

కఠినమైన మాటలు చెపితే

అభిమానులు వెనక్కి వెళ్ళిపోతారు.

----------------------------------------

యోహాను 6:60. ఆయన శిష్యులలో అనేకులు ఈ మాట విని యిది కఠినమైన మాట, యిది ఎవడు వినగలడని చెప్పుకొనిరి.

66. అప్పటినుండి ఆయన శిష్యులలో అనేకులు వెనుకతీసి, మరి ఎన్నడును ఆయనను వెంబడింపలేదు.

ఎందుకు ద్వేషిస్తారు?

వాళ్ళు చేసేది తప్పు అని

చెపితే ద్వేషిస్తారు

----------------------------

యోహాను 7:7 లోకము మిమ్మును ద్వేషింపనేరదుగాని, దాని క్రియలు చెడ్డవని నేను దానినిగూర్చి సాక్ష్యమిచ్చుచున్నాను

గనుక అది నన్ను ద్వేషించుచున్నది.

Isaac E. Kusuma

మేలుకరమైన మాటలు కాక

కీడు కరమైన దేవుని మాటలు

చెపితే ద్వేషమే పెంచుకుంటారు.

-------------------------------------

1.రాజులు 22:8. అందుకు ఇశ్రాయేలు రాజు ఇమ్లా కుమారుడైన మీకాయా అను ఒకడున్నాడు; అతని ద్వారా మనము యావె యొద్ద విచారణ చేయవచ్చును గాని, అతడు నన్నుగూర్చి మేలు ప్రకటింపక కీడే ప్రకటించును గనుక అతనియందు నాకు ద్వేషము కలదని చెప్పెను.

2 దినవృత్తాంతములు 18:7 ఇశ్రాయేలు రాజు యావె యొద్ద విచారణచేయుటకు ఇమ్లా కుమారుడైన మీకాయా అను ఒకడు ఇచ్చట ఉన్నాడు; అయితే అతడు నన్నుగూర్చి మేలు ప్రవచింపక నిత్యము కీడునే ప్రవచించుచున్నాడు గనుక నేను వాని యందు పగ గలిగియున్నాననగా యెహోషాపాతురాజు ఆలాగనవద్దనెను.

తప్పును సరిదిద్దితే ఎవరికి ఇష్టం ఉండదు

CORRECTION IS VERY GREVIOUS:

------------------------------------------------

హెబ్రీయులకు 12:11 మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునే గాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును.

Isaac E. Kusuma

నిజం చెపితే శత్రువు

గానే చూస్తారు:

------------------------

గలతియులకు 4:16 నేను మీతో నిజమాడినందున మీకు శత్రువునైతినా?

అపహాసకులను గద్దిస్తే

వారు మనలను ద్వేషిస్తారు:

----------------------------------

సామెతలు 9:8 అపహాసకుని గద్దింపకుము గద్దించినయెడల వాడు నిన్ను ద్వేషించును. జ్ఞానముగలవానిని గద్దింపగా వాడు నిన్ను ప్రేమించును.

బుద్ధి చెపితే పగబడతారు

యధార్ధంగా మాట్లాడితే అసహ్యించుకుంటారు

--------------------------------------------------

ఆమోసు 5:10 అయితే గుమ్మములో నిలిచి బుద్ధి చెప్పువారి మీద జనులు పగ పట్టుదురు; యథార్థముగా మాటలాడు వారిని అసహ్యించుకొందురు.

ఈ అనుభవాలన్నీ రుచి చూసినవాడ్ని,

మీకు కూడా ఇలాంటివి ఎదురైతే అప్పుడు అర్థం అవుతాను మీకు

అంతవరకు మీకు నేను అర్ధం కాను.

బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ

98493 85038

Isaac E. Kusuma

Isaac E. Kusuma